

# ఉత్తరాలు విశేషాలు

—ఎమ్. హరా

టు
ది ఎడిటర్
విన్నటి వార పత్రిక

అయ్యా

మా (మీ) పత్రికలో గత వారం 'పాఠకుల టపాసులు' శీర్షికలో మీరుప్రచురించినశ్రీమతి మరియు శ్రీ వంటాముదం సంకటయ్య విరత్యరాస్యపురం నుంచి రాసిన లేఖని పునః పరిశీలించగలరని ప్రార్థిస్తున్నాము. 'వెన్నెలవాన' అనే వ్యాసం చాలా అందంగా, భారంగా, బరువుగా వుందని వారు సుదీర్ఘ లేఖ రాశారు. అదీ కల్తీలేని కాపీ ఉత్తరం. గత మాసంలో మీరు ప్రచురించిన 'వెన్నెల-వాన' అనే కవితపై ఏకాక్షి రాసిన సంచలనాత్మక, సుదీర్ఘ. ఉత్తరాన్ని అచ్చు తప్పులతో సహా శుభ్రంగా కాపీచేసి పంపారు. సంకటయ్య గారు. ఇటువంటి ఎంగిలి ఉత్తరాలు మీ (మా) పత్రికలో చోటు చేసుకోవడం నాకు చాలా బాధగా, విచారంగా వుంది. నా బి. పీ కూడా పెరుగుతున్నది అదే వేరే విషయం.

ఇక అసలు విషయానికి వస్తున్నాను. మీరు ఉత్తరం చివర శ్రీమతిమరియు శ్రీ వంటాముదం సంకటయ్య అని ప్రచురించారు. కాని వారి శ్రీమతైన నేనువారితో కలిసి వుండటంలేదని తెలియజేయ దానికి చాలా సంతోషిస్తున్నాను. వారి వ్యక్తిగత విషయాల్లోకి నేను వెళ్ళడంలేదు. యదార్థం వివరిస్తున్నాను. వోపిగ్గా చదవండి. చెత్త బుట్టలోపడెయ్యకండి. ప్లీజ్ చదవండి. రెండో సారి చెబుతున్నందుకు ఏమనుకోకండి.

నేనిప్పుడు శ్రీ వారితో వుండటంలేదు. విడాకులకోసం కోర్టుకి వెళ్ళాను. కేసు నడుస్తున్నది. శాస్త్రోక్తంగా, ఆరువేల కట్నంతో వివాహం చేసుకున్న నాతోగాక శ్రీ సంకటయ్య పేద పిసుక్కునే వెంకటమ్మతో కలిసి వుంటున్నారని చెప్పడానికి నేను చాలా సిగ్గుపడుతున్నాను. న్యాయ సమ్మతమైన, శాస్త్ర సమ్మతమైన శ్రీమతి నేడు వారితో కలిసి వుండటంలేదు. కోర్టులో కేసు నడుస్తున్నది. నేడో రేపో మా యిద్దరికీ విడాకులు లభించే సమయంలో మీరు ప్రచురించిన లేఖ అనేక అపోహలకీ, అనర్థాలకి దారితీస్తున్నది. మా బంధువులకీ, మిత్రులకీ, విరోధులకీ యదార్థ విషయం తెల్పవలసిన నైతిక బాధ్యత నాపై వుంది. శ్రీ వంటాముదం సంకటయ్య గారితో గానీ, వారి వూరితో గానీ, వారి బంధువులతో గాని వారి ఉత్తరంతో గాని, నాకు ఎటువంటి సంబంధం లేదు.

వారు వ్యాసంపై వెలిబుచ్చిన అభిప్రాయాలతో నేను ఏకీభవించడంలేదు. ఆ వెన్నెల వాన వ్యాసం, చాలా వికారంగా, తేలిగ్గా, పేలవంగా, డోకువచ్చేట్లుగా వుంది. యిది నా అభిప్రాయం.

ఇక యిటువంటి కాపీ తప్పుడు ఉత్తరాన్ని ప్రచురించినందుకు మీపై నేను చట్ట రీత్యా ఎందుకు చర్య తీసుకోకూడదో తెల్పగోర్తాను.


నమస్కారాలతో భవదీయ
సులేఖ
అక్షర అక్షయనగర్.

శ్రీమతి (కుమారి) సులేఖ లేఖ కాపీని శ్రీ సంకటయ్యకి పంపాము. వారి సమాధానం చిత్తగించండి : స.॥

అయ్యా

నమస్కారములు. మీఉత్తరం మామాజీ శ్రీమతి లేఖాకాపీ నాకు అందాయి. చాలా సంతోషం.

ఆలుమగలన్న తరువాత అభిప్రాయ భేదాలు రావడం కద్దు. అవివాక హద్దులో ముద్దుగారద్దై పోవడంకూడా కద్దే! ఎద్దులా, పల్లెటూరి మొద్దులా నేనున్నానని షోకైంటి పరమాత్మని ప్రేమించింది. నేను చూసిచూడనట్లు వూరుకున్నాను. వంశ పారంపర్యంగా వస్తున్న మా నగలు నట్రా తీసకుని ఆ పరమాత్మని లేపుకు పోయింది మా శ్రీమతి. నాకు అంతా తెలుసు. వాళ్ళు పట్నం వెళ్ళారు. కట్టుబట్టలతో వచ్చిన ఆ బడుద్ధాయికి అన్నీ కొనిపెట్టింది. నేనేమీ తొందర పడలేదు. తిట్టలేదు. కొట్టలేదు. పట్నంవెళ్ళి బ్రతిమాలాను. వంశ పారంపర్యంగా వస్తున్న నగలు తిరిగి యివ్వమన్నాను. అవి మా యింటి కోడలు పెట్టుకోవలసిన నగలని చెప్పాను. నువ్వు పోతే యింకొత్తి వస్తుంది. ఈ నగలు రావడం కష్టం కదాని చాలా వివరంగా చెప్పాను. నగలు అమ్మేశానంది. నాకు కోపం వచ్చి పోలీస్ రిపోర్టు యిచ్చి విడాకుల



మీకు 'డోకు' వస్తోందని, ఏదో ఊహించుకొంటున్నారు- అదేం కాదు- మీరు ఆ "వెన్నెలవాన" వ్యాసం చదివుంటారు..!!

కోసం అర్జీ పెట్టాను. ఎకరం పొలం అమ్మి ప్లీడర్ని కలిశాను. అదీ సంగతి.

ఇక ఆ సులేఖిని నగలు అమ్మిన డబ్బుతో బజారు మని షిగా మారి నాపై బురద చల్లింది. ఈ రొచ్చు ప్లీడర్ చెప్పిన పాఠాలయి వుంటాయి. నాకూ వెంకటమ్మకి రంకు కలిపింది. యిది నా ప్రవేటు విషయం. నా జవాబుకి సింహావలోకనం.

ఇక అసలు విషయానికి వస్తున్నాను, వెన్నెల వాన అనే వ్యాసం నన్నూ వెంకటమ్మని చాలా ఉద్రేకపరిచింది. ఆనంద పరిచింది. ఆ ఆనందలో ఉక్కిరి బిక్కిరై ఏదో తెలీని ఉద్రేకంతో, స్వంత ఆలోచనలతో ఎటు అను కరణలు లేకుండా చాలా జాగ్రత్త పడి జాయింట్‌గా ఆ సుదీర్ఘ లేఖ వ్రాశాము. యిద్దరంకలిసి రాశాము కాబట్టి ఆ లేఖ చివరలో నా పేరుకిముందు శ్రీమతి మరియు శ్రీవంటాముదం సంకటయ్య అని వ్రాశాను. వెంకటమ్మని నేను


తున్న సులేఖి నా భార్యకాదు. ఇది అసలుసిసలైన యదార్థం.

ఇకపోతే కాపీ విషయం. నా ఉత్తరం కాపీ ఉత్తరమని అభి యోగం చేశారు. వంకాయ కూర ఎలా వుందంటే కొందరు బాగుం టుంది అంటారు. మరికొందరు చాలా బాగుంటుంది అంటారు. ఇంకొందరు భేషుగ్గా వుంటుం దంటారు. నన్నడిగితే 'బాగుం టుంది' అని నేనంటే కొందరి అభిప్రాయాలు కాపీ కొట్టకని నన్ను దబాయిస్తే నేనేం జవాబు చెప్పాలి? చాలా బాగుంటుంది. భేషుగ్గా వుంటుందని నేనన్నా అదీ కాపీ అభిప్రాయమే కాదా?

ఇప్పటికే విసిగించాను.
ఇక వుంటాను.
భవదీయుడు
శ్రీమతి అండ్ శ్రీ వంటా
ముదం సంకటయ్య
నిరక్ష్యరాస్మపురం.

ఉత్తరాల రచయిత(త్రు)లకి విన్నాపము.


కుటుంబ సభ్యులతో, బంధు





శాస్త్రోక్తంగా కన్నం తీసుకుని వివాహం చేసుకోకపోయినా ఆమె నా భార్యే! మా అనుబం ధం ఈనాటిది కాదు. సులేఖి రాక ముందే వెంకటమ్మ నా జీవితం లోకి ప్రవేసించింది. శ్రీమతి మరియు శ్రీ అనగానే సులేఖి అనవసరంగా భుజాలు తుడుము తుంది. బజారు ఫ్రీగా బ్రతుకు

మిత్రులతో కలసి ఉత్తరాలు వ్రాశేవారు. తాము చట్టరీత్యా కలిసి వుంటున్నామని ధృవీకరణ పత్రం జతపరిచి పంపాలి. లేకుంటే సామూహికంగా రాసిన ఉత్తరాలు పరిశీలించబడవు. గ్రహించగలరు. సం॥ విన్నటి వారపత్రిక.


మూలశంకకు
త్వరగా నమ్మకమైన
హెడన్సా
విరేపనముతో
చికిత్సను పొందండి
- శస్త్రచికిత్స
అవసరములేదు!




చర్మ రోగం సోకిందా?



ఉపశమనం కల్గించే లిచెన్‌సా స్కిన్ ఆయింటు మెంటు నిరపాయకరంగా, శీఘ్ర నివారణ కలిగిస్తుంది.

రుజువు చేయబడిన 6 మందులుతో కూడిన నిరపాయకరమగు నాజూకైన ములాము అమోఘంగా పనిచేస్తుంది చర్మరోగాలకు, కోతలకు, పుండ్లకు....మరియు మొటిమలకు, చమటకాయలకు పొడుపుడుకాయలకు!

చర్మరోగాలు కన్పించీ కన్పించడంతోటే నిరపాయకరమైన శీఘ్ర నివారణకు లిచెన్‌సా వెంటనే ఉపయోగించండి.

లిచెన్‌సా స్కిన్ ఆయింటు మెంటు

7549 TG